

దరఖాస్తుల ఆహ్వానం

యాచారం, జనవరి 26(ఆంధ్రజ్యోతి) : గున్‌గల్ మోడల్ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్లు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు లావణ్య తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు చెప్పారు. www.telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓసీ విద్యార్థులకు రూ.200. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 రుసుం చెల్లించాలన్నారు. మే 5న హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. 13న పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4గంటల పరీక్ష ఉంటుందన్నారు.

మాటిచ్చారు... నిలబెట్టుకున్నారు

- ఆరు గ్యారెంటీలను అమలు చేసిన సీఎం రేవంత్
- ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి



ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందిస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలను కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రేషన్ కార్డులకు 80 వేలు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 36 వేలు, రైతు ఆత్మీయ భరోసాకు 5 వేల దరఖాస్తులు వచ్చాయని.. శంషాబాద్ మండలంలో 6264 నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు 3758 ఆత్మీయ రైతు భరోసాకు 262 దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. మండలంలో 16 వేల ఎకరాల సాగు భూమిని గుర్తించినట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో లేఅవుట్లకు, గుట్టలకు, సాగులో లేని భూములకూ రైతుబంధు ఇవ్వడంతో వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని విమర్శించారు. కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు నేటి నుంచి అమలు కానున్నాయని పేర్కొన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్‌పల్లిలో 305 మందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు 78, రైతులు భరోసా 469, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఐదుగురికి ఇచ్చామని చెప్పారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సిన్హా, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్ దత్, ముదిరాజ్ రాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్, మల్కారం పీఏసీఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, గడ్డం శేఖర్‌యాదవ్, దండుఇస్తారి, యాటకారి సంగీతసిద్దేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థుల నృత్యాలు



కలెక్టరేట్‌లో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు కొండాపూర్‌కు చెందిన ఎమ్. రాంరెడ్డిని ఘనంగా సన్మానించారు. వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. అలాగే విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డీసీపీ సునీత, ఏవో సునీల్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి



జెండా వందనం చేస్తున్న కలెక్టర్

ప్రగతి పరుగులు!

అభివృద్ధి పథంలో జిల్లా

- పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- కలెక్టర్ నారాయణరెడ్డి
- కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్
- అలరించిన శకటాల ప్రదర్శన
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు



గిరిజన వేషధారణలో అదనపు కలెక్టర్







రంగారెడ్డి అర్బన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. గణతంత్ర వేడుకల్లో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజల బంగారు భవిష్యత్ కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేయటానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నెట్ జీరో సిటీ ఏర్పాటులో భాగంగా మీర్‌ఖాన్ పేట్ వేదికగా రూ.156 కోట్ల వ్యయంతో నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయంతో పాటు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ప్రణాళికలు రూపకల్పన చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లాకు సంబంధించి ఔటర్ రింగ్ రోడ్డు వరకూ విస్తరించిన పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌గా పేర్కొంటూ... దీని పరిధిలోని ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, పార్కులు కబ్జాలకు గురికాకుండా కాపాడటానికి హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అనే సంస్థను ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సంస్థ సర్కారీ ఆస్తుల పరిరక్షణతోపాటు, విపత్తులు ఏర్పడిన సమయంలో అత్యవసర సేవలను అందించనున్నట్లు తెలిపారు.

సమగ్ర సర్వే ద్వారా సమాచారం

జిల్లాలో జీహెచ్‌ఎంసీని మినహాయించి 5,376 ఎన్యూమరేటర్లు, 540 మంది సూపర్ వైజర్లతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నిర్వహించడం జరిగిందని... దీని ద్వారా 5,62,598 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ పంటల సాగు 72,426 ఎకరాలలో విస్తరించి ఉందన్నారు. సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం ద్వారా 2024-25 సంవత్సరంలో 279 మంది రైతులకు 219.45 హెక్టార్లలో మామిడి, జామ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ మొదలగు పండ్ల తోటలను, పూల తోటలను, కూరగాయలను సాగు చేసేందుకు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వనమహోత్సవం ద్వారా జిల్లాలో 2024-25 సంవత్సరంలో జిల్లాలో 76.72 లక్షలు మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం 83 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను 29,5,46 హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

పేదల సంక్షేమం కోసం..

జనవరి 21 నుంచి 24వ తేదీ వరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామ సభలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు పంట పెట్టుబడి సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డులకు

మిగతా 6వ పేజీలో...

ఏక కాలంలో రుణమాఫీ

రైతన్నలకు రెండు లక్షల రూపాయల వరకూ ఏకకాలంలో రుణమాఫీ చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. మన జిల్లాలో ఇప్పటి వరకు 1.26 రైతులకు రూ. 769.53 కోట్లు రుణమాఫీ చేసినట్లు తెలిపారు.

రైతు బీమాతో ధీమా

రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి అమలు చేస్తున్న రైతు బీమా పథకం ద్వారా జిల్లాలో 2023-24 సంవత్సరంలో 1045 రైతు మరణాలు నమోదు కాగా, మొత్తం 52.25 కోట్లు రైతుల నామిని ఖాతాలలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

బిందు సేద్యంతో ఆయిల్ పామ్ సాగు

2024-25 సంవత్సరంలో జిల్లాలో 3 వేల ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 548 రైతులకు 920 ఎకరాలకు పరిపాలన మంజూరైందని తెలిపారు. అందులో 509 ఎకరాలలో మొత్తం 456 మంది రైతులు బిందు సేద్య పరికరాల సహాయంతో మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు.

ప్రత్యేక పాలన షురూ..

బల్దియాలకు ప్రత్యేక అధికారుల నియామకం

- నేటి నుంచి ప్రత్యేక అధికారులదే నిర్ణయాధికారం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం





పరిగి/మేడ్చల్ జనవరి 26(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ఆదివారం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లాలోని 15 మున్సిపాలిటీలు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 13 మున్సిపాలిటీలు, వికారాబాద్ జిల్లాలో నాలుగు బల్దియాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.

మేడ్చల్ జిల్లాలో ప్రత్యేక అధికారులు :

బోడుప్పల్ మున్సిపాలిటీకి ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, దమ్మాయిగూడకు మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, దుండిగల్‌కు డీడీఎంఏ, సీ అండ్ డీఎంఏ హైదరాబాద్ వి.సాయినాథ్, ఘట్‌కేసర్‌కు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, గుండ్లపోచంపల్లికి జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ సీఎన్ రఘుప్రసాద్, జవహర్‌నగర్‌కు జేడీఎంఏ/ సీడీఎం హైదరాబాద్ బీ.సంధ్య, కొంపల్లికి ఎంఏ అండ్ యూడీ సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్, మేడ్చల్‌కు జేడీఎంఏ/ సీ అండ్ డీఎంఏ నారాయణరావు, నాగారానికి మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, నిజాంపేట్‌కు జీహెచ్ఎంసీ అడిషనల్

మిగతా 5వ పేజీలో...

నాలుగు బల్దియాలకు ఒక్కరే..

వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు ఒకే ఉన్నతాధికారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సుధీర్ ప్రత్యేక అధికారిగా సోమవారం నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లాలోని నాలుగు పురపాలికలకు నలుగురు ప్రత్యేక అధికారులను నియమిస్తారని అంతా భావించారు. అయితే ఒక్క అధికారికే బాధ్యతలు ఇవ్వడం గమనార్హం. నాలుగు మున్సిపాలిటీలకు ఒకే అధికారి కొనసాగడం మూలంగా పాలనపరంగా సవాళ్లు ఎదురయ్యే పరిస్థితులు లేకపోలేదు. అన్నిచోట్ల ఇంజనీరింగ్ విభాగం అధికారుల కొరత తీవ్రంగా ఉంది.

పేదల సంక్షేమానికే పథకాలు

- ఆరు గ్యారెంటీలు అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



తక్కళ్లపల్లిలో మాట్లాడుతున్న కోదండరెడ్డి

యాచారం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండలం తక్కళ్లపల్లిలో ప్రజాపాలన సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పత్రాలను ఆయన అందించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12వేల సాయమందిస్తున్నామన్నారు. పాడి పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు, ఇల్లు మంజూరు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు పేదలకు చేసిందేమీ లేదన్నారు. ఆత్మీయ భరోసా మేనిఫెస్టోలో లేనప్పటికీ అమలు చేస్తున్న విషయం విపక్షాలు గమనించాలన్నారు. గ్రామంలో నిషేధిత జాబితాలో ఉన్న భూములను మరోమారు విచారణ చేసి రైతులను ఆదుకోవాలని తహసీల్దారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు టి.అయ్యప్ప, ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్, బీఎన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆర్.వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచులు సంతోష, దూస రమేష్, ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ ఎం.నిరంజన్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రజాపాలనలో

శరవేగంగా రాష్ట్రాభివృద్ధి

- బీఆర్ఎస్‌లా మాటలతో మభ్యపెట్టం
- చేతలతో పథకాలు అమలు చేస్తాం
- టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్



పత్రాలు అందజేస్తున్న మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే వీర్లపల్లి

నందిగామ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రజల ఆదరణతోనే అధికారంలోకి వచ్చామని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. నందిగామ మండలం అప్పారెడ్డిగూడలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌లతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో యాత్రకు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు నీరాజనం పట్టిన విషయం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా మాటలతో మభ్యపెట్టకుండా చేతలతో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఆయన చేసిన 7 లక్షల 50 వేల కోట్ల రూపాయలకు వడ్డీ కడుతున్నామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్కరికీ రేషన్‌కార్డు కానీ, ఇల్లు కానీ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావూస్ పర్యటనలో లక్షా 73 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారని తెలిపారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో దోచుకొని దాచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ఎలాంటి రాజకీయం లేకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని తెలిపారు. చిన్న గ్రామమైన అప్పారెడ్డిగూడలో 160 రేషన్ కార్డులు, 137 ఇందిరమ్మ ఇండ్లు రావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీ అనిల్‌కుమార్‌తో కలసి లబ్ధిదారులకు ఆయా పథకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ కుసుమ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ అబ్దుల్ ఫయూమ్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు ఫయూమ్ ఖురేషి, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్‌రెడ్డి, బీష్వ కిష్టయ్య మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, నాయకులు శివశంకర్ గౌడ్, జంగ నర్సింలు, కొమ్ముక్రిష్ణ, చంద్రపాల్ రెడ్డి, కుమార్‌గౌడ్, కావలి క్రిష్ణ, శ్రీశైలం, శివ, రాజశేఖర్, రవి, శేఖర్, భాస్కర్, రవితేజ, గిరి, రవి, సుమన్, సీతారాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే షాద్‌నగర్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే షాద్‌నగర్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధిని సాధించిందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. షాద్‌నగర్ మున్సిపల్ ఆఫీసులో ఆదివారం చైర్మన్, కౌన్సిలర్లకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి నవీన్‌కుమార్‌రెడ్డి హాజరై మున్సిపల్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందించిన సహకారంతో షాద్‌నగర్ పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చి, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలను నిర్మించి, వీధి దీపాలను ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలను కల్పించారని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో చైర్మన్, కౌన్సిలర్ల కృషి అమోఘమని నవీన్‌కుమార్‌రెడ్డి అభినందించారు. అంతకు ముందు బీఆర్ఎస్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్‌లతో పాటు బీఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించారు. కమిషనర్ వెంకన్న, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య, బీఆర్ఎస్ నాయకులు వి.నారాయణరెడ్డి, వై.రవీందర్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, వై.మురళీయాదవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



సన్మానం పొందిన చైర్మన్, కౌన్సిలర్లతో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

వ్యసనాలకు దూరంగా ఉండాలి



మంచాల, జనవరి26 (ఆంధ్రజ్యోతి): యువత వ్యసనాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు సూచించారు. మంచాల మండల పరిధి జాపాలలో ఆదివారం జేపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజహితానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ మధు, జేపీఎల్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయం

కడ్తాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సామాజిక అసమానతలు, కుల వివక్ష, అన్యాయాలను రూపు మాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని, ఆయన సేవల చిరస్మరణీయమని బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంటేకార్ తిరమలేశ్వర్ సహకారంతో ఏర్పాటుచేసిన జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఉత్తమ సేవలకు ప్రత్యేక గుర్తింపు

ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్లు ● వికారాబాద్‌లో 167, మేడ్చల్‌లో 165 మందికి అవార్డులు

వికారాబాద్/మేడ్చల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్లు ప్రశంసా పత్రాలు అందజేశారు. వికారాబాద్ జిల్లాలో 167 మంది అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రతీక్‌జైన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇందులో వివిధ శాఖలకు సంబంధించి 128 మంది అధికారులకు, సిబ్బందికి, 39 మంది పోలీసు శాఖ అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 165 మంది అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ గౌతమ్ అవార్డులు ప్రదానం చేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 165 మందికి కలెక్టర్ అవార్డులు అందజేశారు.



కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

మేడ్చల్ జిల్లా అధికారులు







కలెక్టర్ గౌతమ్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి, పక్కన జిల్లా అధికారులు

వికారాబాద్





ఇష్టారాజ్యంగా ఐదేళ్ల పాలన



మాట్లాడుతున్న వైస్ చైర్‌పర్సన్ దీప నర్సింహులు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు

తాండూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీ ఐదేళ్ల పాలన భార్యాభర్తలకు ఇష్టారాజ్యంగా మారిందని తాండూరు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీపానర్సింహులు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు మంకాల రాఘవేందర్, సంగీతఠాకూర్, వరాల శ్రీనివాస్‌రెడ్డి, ఆసిఫ్, నాయకులు ఎర్రం శ్రీధర్, గుండప్పలు ఆరోపించారు. ఆదివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చరిత్రలో ఎక్కడా లేనివిధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. దొంగల పాలన, దొంగ ఓటు వ్యవహారంతో సాగిందని ఆరోపించారు. భర్త బెదిరింపులు, భార్య అవినితి ఐదేళ్లు సాగిందని, ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ తాండూరు మున్సిపాలిటీ పరువు ప్రతిష్టలను దెబ్బతిసిన ఘనత చైర్‌పర్సన్‌కే దక్కిందని వ్యాఖ్యానించారు. భార్యభర్తల బెదిరింపులకు మున్సిపల్‌లో అధికారులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని పేర్కొన్నారు.

కలుపు తీసిన బైక్‌రైడర్స్



టమాట చేనులో కలుపు తీస్తున్న బైక్ రైడర్స్

షూడూరు, జనవరి 26, (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్నం యువత వినూత్నంగా ఆలోచించారు. వ్యవసాయంపై ఆసక్తి పెంచేలా ఇండియ్ అప్రోడ్ ప్లాన్ బైక్ రైడర్స్ ఆధ్వర్యంలో 18 మంది యువకులు ఆదివారం షూడూరు మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో పొలంబాట పట్టారు. అక్కడ టమాట చేనులో పెరిగిన కలుపును తొలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు వ్యవసాయంపై ఆసక్తి పెంపొందించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి ఏడాది ఏదో ఒక అవగాహన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. పొలంలో పనిచేయం సంతోషానిచ్చిందని పేర్కొన్నారు. అనంతరం మహిళా రైతుకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యువకులను చూసిన గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

కీసర, జనవరి 26(ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకాలను ఆదివారం భోగారంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఇళ్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయానికి పెట్టుబడి కింది రైతు భరోసా, స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.5 లక్షలు మంజురులో లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. పథకాలు రానివారు ఆందోళన చెందాల్సిన పని లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్, మండల వ్యవసాయ అధికారి మాదవీలత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

శామీర్‌పేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని శామీర్‌పేట మండల స్పెషలాఫీసర్, జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శంకర్‌కుమార్, జిల్లా హార్టికల్చర్ ఏడీ శ్రీధర్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా శామీర్‌పేట మండలం పొన్నాల్ గ్రామంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలసి వివిధ పథకాల కింద ఎంపికైన 647 మంది లబ్ధిదారులకు పథకాల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ ఏడీ శ్రీధర్, ఎంపీడీవో మమతాబాయి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మేయర్ శాంతికోటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నందారంలో..

దౌల్తాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులకు అధికారులు అందించారు. ఆదివారం దౌల్తాబాద్ మండలంలోని నందారం గ్రామంలో ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, తహసీల్దార్ గాయత్రి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై రమేష్‌గౌడ్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందని తెలిపారు.

పరిగి జైలు ఉద్యోగినికి ఉత్తమ సేవా పురస్కారం

పరిగి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జైళ్ల శాఖలో ఉత్తమ సేవలు అందించిన పరిగి సబ్‌జైలులో జూనియర్ అసిస్టెంట్ వనజను ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం నగరంలోని చర్లపల్లిలో జైళ్ల శాఖ డీజీ డాక్టర్ పి.సౌమ్యమిశ్రా చేతుల మీదుగా వనజ ఉత్తమ సేవా పురస్కారంతోపాటు రూ.5 వేల క్యాష్ అవార్డును అందుకున్నారు.



ఆదిభట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డికి..

ఆదిభట్ల జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆదిభట్ల సీఐ ఎస్. రాఘవేందర్‌రెడ్డి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డిలు ఉన్నారు.



రూ.119 కోట్లతో అభివృద్ధి

- స్పీకర్ హయాంలో ప్రగతి పరుగులు
- రిజర్వేషన్ వస్తే మళ్లీ చైర్‌పర్సన్ అవుతా
- వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్



వికారాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల కాలంలో వికారాబాద్ పట్టణాన్ని రూ. 119 కోట్లతో అభివృద్ధి చేశామని, మరోసారి రిజర్వేషన్ అనుకూలంగా వస్తే చైర్‌పర్సన్ అవుతానని, ఆ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట ఇచ్చారని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మునిసిపల్ కార్యాలయంలో చివరి రోజు చైర్‌పర్సన్ హోదాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన బీఆర్ఎస్ అంటే గౌరవం ఉందని, కొందరూ చెప్పుడు మాటల వల్ల పార్టీని వీడడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ఎంతో సేవ చేశామని ఎంతో మంది ప్రాణాలను కాపాడామనే ఆత్మసంతృప్తి ఉందన్నారు. 34 వార్డుల కౌన్సిలర్లు, ప్రజలు అందరూ సహకరించారని, పలువురు కౌన్సిలర్లు విభేదించినా వారి సహకారం కూడా మరువలేనిదని అన్నారు. చిన్ననాటి నుంచి తెలుసుకున్న విషయాల కంటే ఈ ఐదేళ్లలో ఎంతో తెలుసుకున్నానని, రాజకీయం విలువలు తెలిశాయన్నారు. నాలుగేళ్లలో బల్దియా అభివృద్ధి కాలేదని, చివరి సంవత్సరంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అభివృద్ధి చేపిస్తానని మాట ఇచ్చారని అన్న మాట ప్రకారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారని తెలిపారు. ఆయన హయాంలో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని ఆమె భరోసా వ్యక్తం చేశారు.

డాక్టర్ బీవీ రావు సేవలు చిరస్మరణీయం



బీవీ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అల్వాల్‌రెడ్డి, సిబ్బంది

కొత్తూర్, జనవరి 26:(ఆంధ్రజ్యోతి) పౌల్ట్రీ పితామహుడు డాక్టర్ బీవీ రావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వెంకటేశ్వర్ హేచరీస్ జనరల్ మేనేజర్ డాక్టర్ అల్వాల్‌రెడ్డి అభివర్ణించారు. డాక్టర్ బీవీ రావు వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ వద్ద గల వెంకటేశ్వర్ హెచరీస్‌లో ఆవరణలో అయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ అల్వాల్‌రెడ్డి మాట్లాడుతూ బీవీ రావు పౌల్ట్రీ రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. పౌల్ట్రీ పరిశ్రమల ద్వారా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా హెచరీస్‌కు చెందిన 5వేల మంది ఉద్యోగులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశామని, 10వేల మంది ఉద్యోగులకు భోజన వసతి కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో సంజయ్, రవికుమార్, ఐఎస్ఎస్ మూర్తి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం!

షాద్‌నగర్ అర్బన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని ఆవిష్కరించిన జాతీయ జెండాకు అవమానం జరిగింది. షాద్‌నగర్ ఆర్అండ్‌బీ భవనం ఎదురుగా ఉన్న ఆనాథశ్రయుల కేంద్రంపై తలకిందులుగా అవనతమై జెండా కనిపించింది. ఆదివారం మధ్యాహ్నం అటుగా వెళ్తున్నవారు గమనించి ఫొటోలు, వీడియోలు తీశారు. కాగా అనాథాశ్రయుల భవనంపై నిర్వాహకురాలు సదాలక్ష్మి సక్రమంగానే జెండాను ఆవిష్కరించిందని, ఆ తరువాత గుర్తుతెలియని వ్యక్తులు జెండాను తీసి తలకిందులుగా చేశారని మున్సిపల్ కమిషనర్ వెంకన్న అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసి విచారణ చేయిస్తామని తెలిపారు.



తలకిందులుగా ఉన్న షాద్‌నగర్ అనాథాశ్రయం వద్ద ఎగరేసిన జెండా

అలస్యమైంది.. కలెక్టర్‌తో మాట్లాడుతా..

చౌదరిగూడ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): నా పాఠశాల నా ఇష్టం.. జెండా ఏ సమయంలోనైనా ఎగురవేస్తా.. ప్రభాతభేరి సమయానికి కావాలని రూల్ ఉందా? అయినా మీకు నా ఫొటో తీసేంత దమ్ము ఉందా? అవసరమైతే కలెక్టర్‌తో మాట్లాడుతా.. అంటూ ఓ జీహెచ్‌ఎం మీడియా ప్రతినిధులపై కస్సుబస్సుమన్నారు. ఈ సంఘటన ఉదయం 9.38 నిమిషాలకు ఇంద్రనగర్‌లో జెండావిష్కరణ చేసే సమయంలో జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రనగర్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాల ఆవరణలో ఉన్న ప్రాథమిక, అంగన్ వాడీ కేంద్రాల్లో సైతం ఆలస్యంగా జెండా ఆవిష్కరణ చేసిన తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌లు జెండాను ఎగురవేయాలని సూచించారు. జీహెచ్‌ఎం ఉదయ్‌కుమార్ తీరుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులు మీడియాకు తెలిపారు.

వేడుకలకు దూరంగా వ్యవసాయ కార్యాలయం

కేశంపేట, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండల వ్యవసాయ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. ఎందుకని పలువురు ఏవో శిరీషను ప్రశ్నించగా అద్దె భవనంలో మండల వ్యవసాయ కార్యాలయం కొనసాగుతుందని, తన వద్ద సిబ్బంది లేరని పొంతన లేని సమాధానం ఇచ్చారు. తాను ప్రత్యేకాధికారిగా ఉన్న గ్రామంలో జెండావిష్కరణలో పాల్గొన్నానని చెప్పింది. విచిత్రమేమింటంటే ఏఈవోలు తమ పరిధిలో ఉండరని, వారు ఏడీఏ పరిధిలోని పనిచేస్తారని.. తమ క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో జెండాను ఆవిష్కరిస్తారని ఉచిత సమాధానం ఇచ్చారు.

ప్రత్యేక పాలన షురూ..

(3వ పేజీ తరువాయి)

కమిషనర్ (ఎడీఎంఏ)రఘుప్రసాద్, పీర్జాదిగూడకు ఎంఆర్‌డీఎల్ ఎండీ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, పోచారం బల్దియాకు ఎంఆర్‌డీఎల్ ఎండీ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, తుముకుంట కు జేడీఎంఏ/ సీడీఎంఏ హైదారాబాద్ బీ.సంధ్యలను నియమించింది.

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక అధికారులు

ఆదిబట్ల బల్దియాకు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, ఆమనగల్‌కు జేడీఎంఏ/ సీడీఎంఏ బీ. శ్రీనివాస్, బడంగ్‌పేట్‌కు సీఎం ప్రత్యేక కార్యదర్శి పీ.శ్రీనివాస్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్‌కు జేడీఎంఏ/ సీడీఎంఏ పీ.శ్రీధర్, ఇబ్రహీంపట్నంకు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జల్‌పల్లికి జేడీఎంఏ/ సీడీఎంఏ బీ.శ్రీనివాస్, మణికొండ కు ఆర్‌డీఎంఏ హైదరాబాద్ జే.శ్రీనివాస్‌రావు, మీర్‌పేట్‌కు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, నార్సింగి జేడీఎంఏ/ సీడీఎంఏ పీ. శ్రీధర్, పెద్దఅంబర్‌పేట్‌కు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, షాద్‌నగర్‌కు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, శంషాబాద్‌కు జేడీఎంఏ/ సీడీఎంఏ పీ.శ్రీధర్, శంకర్‌పల్లికి డీడీఎంఏ/ సీ అండ్ డీఎంఏ హైదరాబాద్ సాయినాథ్, తుక్కుగూడకు జేడీఎంఏ/ సీడీఎంఏ బీ. శ్రీనివాస్, తుర్కయాంజాల్‌కు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌లను నియమించింది.

జాబితాలో పేర్లు లేవని గ్రామస్తుల ఆందోళన

ఎమ్మెల్యే సమక్షంలో అధికారులను ప్రశ్నించిన ఈర్లపల్లి గ్రామస్తులు

చేవెళ్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇళ్లు, రేషన్‌కార్డులు రాలేదంటూ గ్రామస్తులు మండిపడ్డారు. మండల పరిధిలోని ఈర్లపల్లిలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వ పథకాల ప్రొసీడింగ్స్ అందజేసే కార్యక్రమం ప్రారంభించారు. అయితే, జాబితాలో తమ పేర్లు లేవని కొందరు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన వారి పేర్లు మాత్రమే రాశారని అధికారులను ప్రశ్నించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రాలేదని, ఉన్న వారికే వచ్చాయని అధికారులను ప్రశ్నించడంతో కార్యక్రమం రాసాభాసగా మారింది. ఆర్డీవో చంద్రకళ ప్రజలకు సర్ధిచెప్పేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు వినిపించుకోకుండా సభలో ప్రశ్నలు వేయడంతో నేరుగా ఎమ్మెల్యే యాదయ్యతో మాట్లాడి లబ్దిదారులకు వచ్చిన జాబితా ప్రకారం పలువురుకి మంజూరు పత్రాలను అందజేశారు. జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలని.. వారికి కూడా పరిశీలించి పథకాలను ఇస్తామని అధికారులు గ్రామస్తులకు సర్ధిచెప్పారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

మహేశ్వరం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మంచి ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక చింతనను ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని కేరళ విశ్వశాంతి కేంద్రం ప్రధాన కార్యదర్శి స్వామిజీ సునీల్‌దాస్ అన్నారు. మండల పరిధిలోని అవేర్ భగవతి పురంలో అవేర్ సంస్థ వ్యవస్థాపకులు మాధవన్‌జీ ఏర్పాటు చేసిన ఆసుపత్రి, యోగా కేంద్రాలను ఆయన ఆదివారం సందర్శించారు. ఆధ్యాత్మిక చింతనకు చాలామంది దేశ విదేశాలు తిరుగుతుంటారని.. అలాకాకుండా మాధవన్‌జీ హైదరాబాద్‌కు అతి చేరువలో అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆనుకొని పెద్ద ఆసుపత్రులను, యోగా కేంద్రాలను ఏర్పాటు చేశారని.. త్వరలో ఇక్కడే లోకకల్యాణార్థం విశ్వశాంతి కేంద్రాన్ని కూడా ప్రారంభించను

ఊరూవాడా గణతంత్ర వేడుకలు



మొయినాబాద్ రూరల్ : ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో జెండాకు వందనం చేస్తున్న డీన్ రామారావు



మొయినాబాద్ : కేతిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రత్నం తదితరులు



తలకొండపల్లి : జెండా వేడుకల్లో ఉప్పల వెంకటేష్, గట్ల కేశవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి



షాద్‌నగర్ అర్బన్ : ఫరూఖ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద వందన సమర్పణ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, తదితరులు



శంకర్‌పల్లి : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య



షాబాద్ : పోలీస్‌స్టేషన్ ఆవరణలో జెండాకు వందనం సమర్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి సిబ్బంది

జిల్లావ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలపై మువ్వన్నెల జెండాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రీడా పోటీలకు సంబంధించిన బహుమతులను అందజేశారు. ప్రతీ ఒక్కరు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.



రంగారెడ్డి అర్బన్ : గాంధీ భవన్‌లోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



రంగారెడ్డి అర్బన్ : బీజేపీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి



చేవెళ్ల : పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి



ఆదిభట్ల : మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ బాలకృష్ణ



కందుకూరు : ఆర్డీవో కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం పాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తదితరులు



మంచాల : బండలేమూర్‌లో జరిగిన వేడుకల్లో యువకులు



నందిగామ : తహసీల్దార్ కార్యాలయం వద్ద వేడుకల్లో అధికారులు, నాయకులు



మహేశ్వరం : తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీనగర్‌లో గల తన నివాసంలో జెండావిష్కరణలో మాజీ హోంమంత్రి దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు



చౌదరిగూడ : తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జగదీశ్వర్



శంషాబాద్ రూరల్ : సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో జెండాను ఆవిష్కరిస్తున్న చిన జీయర్‌స్వామి



యాచారం : హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ముందు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ కృష్ణంరాజు



కేశంపేట : భరత మాత వేషధారణలో చిన్నారి



ఆమనగల్లు : జాతీయ నేతల వేషధారణలో చిన్నారులు



కొత్తూర్ : మున్సిపాలిటీ వద్ద జెండావిష్కరణలో చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్



ఇబ్రహీంపట్నం : క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● ప్రజాప్రతినిధులు, అధికారులు ● ఇందిరమ్మ ఇళ్లు, రైతు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ



ఆమనగల్లు : పోలెపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



కొత్తూర్ : మక్తగూడలో ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్/చౌదరిగూడ/ఆమనగల్లు/కడ్తాల్/తలకొండపల్లి/మాడ్గుల/చేవెళ్ల/షాబాద్/శంకర్‌పల్లి/మంచాల//ఆదిభట్ల/కందుకూరు/మహేశ్వరం/మహేశ్వరం/షాద్‌నగర్‌రూరల్/కేశంపేట, జనవరి 26:(ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటిస్తూ లబ్ధిదారులకు అందజేస్తున్నా ప్రతిపక్ష నాయకులకు కడుపు మంట ఎందుకు వస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్తగూడలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు. కొందుర్గు,జిల్లేడ్ చౌదరిగూడ మండలాల పరిధిలోని పులుసుమామిడి, తూంపల్లిలో అధికారులు మంజూరు పత్రాలు అందజేశారు. పేదల ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం పోలెపల్లిలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్లు, రైతు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీసీసీ సభ్యుడు బాలాజీ సింగ్, మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషలాఫీసర్ ఆదిలక్ష్మిలతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు. కడ్తాల్ మండలం కొండ్రిగాని బోడు తండాలో మండల స్పెషలాఫీసర్, డీటీడీవో రామేశ్వరి దేవి, ఎంపీడీవో సుజాత, తదితరులు మంజూరు పత్రాలు అందజేశారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున, మాజీ సర్పంచ్ వెంకట్రామ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డిలు ప్రొసీడింగ్‌లు అందజేశారు. మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామంలో ఎంపీడీవో పద్మావతి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్‌లు మంజూరు పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే యాదయ్య చేవెళ్ల మండలం ఈర్లపల్లిలో ప్రొసీడింగ్స్ అందజేశారు. షాబాద్ మండలం ఏట్ల ఎర్రవల్లిలో లబ్దిదారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నియామక పత్రాలు అందజేశారు. చేవెళ్ల ఆర్‌డీవో చంద్రకళ శంకర్‌పల్లి మండలం ఏర్వగూడలో మంజూరు పత్రాలు అందజేశారు. అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమపథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం



చేవెళ్ల : ఈర్లపల్లిలో రేషన్‌కార్డు మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంచాల మండలం లింగంపల్లిలో ప్రొసీడింగ్స్ అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పాడులో ఎమ్మెల్యే మల్‌రెడ్డి పథకాలను ప్రారంభించి లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. రాజకీయపార్టీలకు సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేయాలని, అధికార పార్టీ నేతలు చూపిన వారిని ఎంపిక చేయడం సరికాదని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండలం సరస్వతిగూడలో సంక్షేమ పథకాల ప్రారంభసభను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ప్రతిపక్ష పార్టీ ముందుంటుందన్నారు. అనంతరం మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అందుతాయని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దమ్మతండాలో ప్రొసీడింగ్‌లను అందజేశారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అన్నారు. మహేశ్వరం మండలం పెద్దమ్మతండాలో ప్రొసీడింగ్స్ అందజేశారు. అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తుంటే చూసి ఓర్వలేని ఎమ్మెల్యే సబితా రెడ్డి కడుపుమంటతో కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తుందన్నారు. ప్రత్యేకాధికారి రామారావు ఫరూఖ్‌నగర్ మండలం హాజిపల్లిలో ప్రొసీడింగ్స్‌ను అందించారు. ఆర్డీవో సరిత, తహసీల్దార్ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కేశంపేట మండలం పోమాల్‌పల్లిలో ప్రత్యేకాధికారి రాజారత్నం, నాయకులతో కలిసి ప్రొసీడింగ్స్ అందించారు.



ఆదిభట్ల : కప్పాడులో లబ్దిదారుడికి రైతు భరోసా ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి



కందుకూరు : సరస్వతిగూడలో రైతు ఆత్మీయ భరోసా మంజూరు పత్రం అందిస్తున్న సబితారెడ్డి



మహేశ్వరం : పెద్దమ్మతండాలో మాట్లాడుతున్న కేఎల్లార్

క్రైం కార్నర్

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

● రూ.3.5 లక్షల మేర ఆస్తి నష్టం

చేవెళ్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైన ఘటన ఆదివారం రాత్రి చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చనువల్లిలో చోటుచేసుకుంది. పోలీస్‌లు, స్థానికులు కథనం మేరకు.. చనువల్లి గ్రామానికి వలస వచ్చిన రైతు దశరత్ కొంతకాలంగా గ్రామంలోనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. గ్రామానికి చెందిన తాజోద్దీన్ బండల ఇంటిలో అద్దెకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం ఇంటికి తాళం పూడూర్ మండల పరిధిలోని చీలాపూర్ గ్రామానికి వెళ్లాడు. రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రామస్తులు ఫైర్ అధికారులకు, పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో వచ్చి మంటలను ఆర్పివేశారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తోనే ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు, పోలీస్‌లు చెబుతున్నారు. రూ.1.20 లక్షల నగదు, ఆరు తులాల బంగారం, ఇతర సామగ్రి పూర్తిగా ఖాళీపోయిందని గుర్తించారు. దాదాపుగా రూ. 3.5 లక్షల ఆస్తినష్టం జరిగి ఉంటుందని పోలీస్‌లు చెప్పారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

కడ్తాల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండ్రిగాని బోడు తండాకు చెందిన వెంకటయ్య అదృశ్యమయ్యారు. కడ్తాల సీఐ శివప్రసాద్ కథనం మేరకు.. కొండ్రిగాని బోడు తండాకు చెందిన వెంకటయ్య ఈనెల 23న రాత్రి భార్య శాంతితో గొడవపడి ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. ఫోన్, బైక్ ఇంటి వద్దే ఉంచి వెళ్లాడు. భార్య ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యాచారం పరిధిలో మహిళ..

యాచారం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దుకాణానికి వెళుతున్నట్లు ఇంటి నుంచి బయటకెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధి నల్లవెల్లిలో ఆదివారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన కావ్య శనివారం సాయంత్రం దుకాణం వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి బయటకెళ్లింది. ఎంతకూ రాకపోవడంతో రాత్రివేళ గ్రామంలో ఆరాతీయగా జాడ తెలియలేదు. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహరావు చెప్పారు.

అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

యాచారం, జనవరి 26(ఆంధ్రజ్యోతి) : యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గడ్డమల్లాయగూడ, తక్కళ్లపల్లితండాలో రాచకొండ కమిషనరేట్‌కు చెందిన ఎస్వోటీ ఆదివారం సాయంత్రం బెల్టుదుకాణంపై దాడి చేసి రూ.19వేల విలువైన మద్యం పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు గడ్డమల్లాయగూడలో యార కరుణాకర్ దుకాణంలో ఎస్వోటీ, పోలీసులు దాడి చేసి రూ.14వేల విలువైన మద్యం, తక్కళ్లపల్లితండాలో సక్కుబాయి ఇంట్లోదాడి చేసి రూ.5వేల విలువైన మద్యం పట్టుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

యాచారం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పరిధిలోని ఆకులమైలారంలోని ఇటుకల బట్టీలో కార్మికుడు మృతిచెందాడు. ఒడిషాలోని నవ్‌పాడ్‌కు చెందిన భగ్‌భన్(42) ఇటీవల ఇటుకల తయారీ బట్టీలో కార్మికుడిగా పనికి కుదిరాడు. శనివారం తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా ఇటుక బట్టీ నిర్వాహకులు, కుటుంబీకులు 108 ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతుండగా గుండెపోటుకు గురై మరణించాడు.

ఘనంగా అయిళ్ల శంకరయ్యగౌడ్ వర్ధంతి



ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, బాలాజీ సింగ్, శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాల నాయకుడు, మైసిగండి గ్రామాభివృద్ధికి అవిరళ కృషి సలిపిన అయిళ్ల శంకరయ్యగౌడ్ 33వ వర్ధంతిని ఆదివారం మైసిగండిలో ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శంక రయ్య ఘాట్ వద్ద కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఎస్‌పీసీబీ సభ్యుడు బాలాజీసింగ్, మార్కెట్ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, వైస్‌చైర్మన్ బాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, కొత్తూరు కౌన్సిలర్ కరుణశ్రీసుదర్శన్‌గౌడ్‌లు హాజరయ్యారు. మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. కాగా, శంకరయ్య స్మారకార్థం కడ్తాల మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అట్టహాసంగా మాజీ వైస్ ఎంపీపీ బర్త్‌డే



పారిశుధ్య సిబ్బందికి బియ్యం అందజేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్

కడ్తాల్, జనవరి 26(ఆంధ్ర జ్యోతి): బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు, కడ్తాల మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ జన్మదిన వేడుకలు ఆదివారం కడ్తాల మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణలతో కలిసి ఆనంద్ కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. కడ్తాల మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంద్‌ను బీఆర్ఎస్ తో పాటు పలు పార్టీల, సంఘాల నాయకులు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గంప శ్రీను, మంగళపల్లి నర్సింహ, లాయక్‌అలీ, మహేశ్, హరిచంద్‌నాయక్, సేవ్యానాయక్, వెంకటయ్య, మహేశ్, పాండు, అంజి, శ్రీను, జగన్, సైదులు, రాఘవేందర్, అనిల్, కుమార్, గణేశ్, తదితరులున్నారు. ఆనంద్‌కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రగతి పరుగులు!

(3వ పేజీ తరువాయి)

సంబంధించి 2,60,372 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 3,75,013 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. మహాలక్ష్మీ పథకం కింద ఇప్పటి వరకు 24 కోట్ల 16 లక్షల జీరో టికెట్లను వినియోగించడం జరిగిందని, 910 కోట్ల 12 లక్షల రూపాయలు ప్రయాణ చార్జీల రూపంలో ఆదా చేసుకోవడం జరిగిందని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించే ఈ పథకం కింద జిల్లాలో 2,32,405 మంది లబ్ధిదారులకు రూ.15.34 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు 3,11,459 కుటుంబాలకు ఇప్పటి వరకు ప్రతి నెలా ఉచితంగా విద్యుత్‌ను అందించామని, ఇప్పటి వరకు సబ్సిడీ రూపంలో రూ.11.02 కోట్లు చెల్లించినట్లు చెప్పారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కింద 761 స్కూల్స్

జిల్లాలో 761 అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపిక చేయడం జరిగిందని, వాటిల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.23.09 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. స్కూల్ ఫెసిలిటీ మెయింటనెన్స్ గ్రాంట్ క్రింద 1,225 పాఠశాలలకు రూ.7.83 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని 1,47,642 మంది విద్యార్థులకు రూ.8.86 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా రెండు జతల ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

పల్లె, బస్తీ దవాఖానలు రాష్ట్రంలో టాప్..

జిల్లాలోని 27 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 80 బస్తీ దవాఖానాలు, 158 పల్లె దవాఖానాలు ద్వారా పేదలకు వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. అలాగే తెలంగాణ టీ డయాగ్నోస్టిక్ కింద జిల్లాలో 134 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు చెప్పారు. జిల్లా ఆసుపత్రిలో మానసిక వ్యాధి సేవ కేంద్రం ఇటీవల ప్రారంభించడం జరిగిందన్నారు. మొబైల్ కౌన్సిలింగ్ కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతనంగా నవ జాత శిశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు, వయోవృద్ధుల ఆరోగ్య సేవలకై ఫిజియోథెరపీ కేంద్రం ఇటీవలనే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య మహిళా అనే కార్యక్రమం కింద మన జిల్లాలో ఎంపిక చేసిన 20 ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రతి మంగళవారం 18 సంవత్సరాలు నిండిన మహిళల ఎనిమిది రకాల ప్రత్యేక పరీక్షలను చేసి తగిన చికిత్సలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 1,20,263 మంది మహిళలకు పరీక్షలు చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఏడాదిలో 46, 876 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందు కోసం రూ.139.88 కోట్లు ఖర్చుచేసినట్లు పేర్కొన్నారు.

మహిళలకు బ్యాంక్ రుణాలు

స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా రుణాలను అందించడం జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్‌తో 8,879 సంఘాలకు రూ.757.60 కోట్లు రుణాలను, స్త్రీనిధి సంస్థ ద్వారా ఇప్పటివరకు రూ.10. 49కోట్ల రుణాలను మహిళలకు అందచేయడం జరిగిందన్నారు.

ఈజీఎస్‌తో ఆర్థిక భరోసా

గ్రామాల్లోని వ్యవసాయ కూలీల జీవితాలకు ఆర్థిక బాధ్యత, సామాజిక ఆస్తుల అభివృద్ధి లక్ష్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 సంవత్సరంలో 47.55 కోట్లను ఖర్చు చేసి 19.75 లక్షల పనిదినాలు జిల్లాలో కల్పించడం జరిగిందన్నారు.

ఇందిరా మహిళా శక్తి ఉపాధి

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 900 పట్టణ ప్రాంత మహిళలకు 31.51 కోట్లుతో కూరగాయలు పండ్ల విక్రయం, బేకరీ, పాల ఉత్పత్తుల అవుట్‌లెట్‌లు, బ్యూటీ పార్లర్, ఫ్యాన్సీ స్టోర్ తదితర కార్యక్రమాలను చేపట్టుటకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. జిల్లాలో ఇప్పటి వరకు టీజీఐపాస్ ద్వారా మొత్తం 4,150 పరిశ్రమలను 67,690 కోట్ల పెట్టుబడితో స్థాపించి 7,55,84 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. మెగా ఇన్‌ఫ్రా క్యాటగిరిలో 96 పరిశ్రమలను 46,924 కోట్లు పెట్టు బడులతో స్థాపించి 6,36,426 మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు.

రోడ్ల మరమ్మత్తుకు నిధులు మంజూరు

పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ రహదారుల నిర్మాణంతో పాటు బీటీ రహదారుల మరమ్మతుల కోసం 198 పనులను రూ.451.58 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు కాగా ఇప్పటివరకు 84.69 కిలో మీటర్ల రహదారుల నిర్మాణం, మరమ్మతులు రూ.84.19 కోట్ల వ్యయంతో పనులు పూర్తి చేయగా మిగిలిన పనులు ప్రగతిలో ఉన్నట్లు చెప్పారు. రోడ్లు మరియు భవనాల శాఖలో రహదారుల నిర్మాణం కోసం జిల్లాలో 1,205 కోట్లు అంచనా వ్యయంతో 67 రహదారి పనులు మంజూరు చేయగా అందులో 347.82 కోట్ల వ్యయంతో 17 రహదారుల పనులు పూర్తి కాగా, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నట్లు చెప్పారు.. మహేశ్వరం కోర్టు భవన నిర్మాణం పురోగతిలో ఉందన్నారు.